


# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శుక్రవారం | 29 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 6


# అక్టోబర్ 1న మంత్రి కేటీఆర్ రాకా..

### మంత్రి కేటీఆర్ పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

పెద్దపల్లి, అక్టోబర్ 28(మనం ప్రతినిధి): అక్టోబర్ 1న రాష్ట్ర పురపాలక, ఐ.టి శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ రామగుండంలోని జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ లతో కలిసి పరిశీలించారు. రామగుండం నియోజకవర్గ పరిధిలో జరిగిన పలుఅభివృద్ధి సంక్షేమ పలాలను వివరిస్తూ దశాబ్ది ప్రగతి సభలో రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పాల్గొని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని, అదే సమయంలో వివిధ ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారని తెలిపారు. మంత్రి పర్యటన నేపథ్యంలో నిర్వహించే సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, లబ్దిదారుల సీటింగ్, స్టేజిపై వివిధ ప్రజా ప్రతినిధుల, సీటింగ్, స్టేజ్ డెకరేషన్, వివిధ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో రామగుండం ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని వివరించేందుకు మంత్రి కేటీఆర్ అక్టోబర్ 1న దశాబ్ది ప్రగతి సభకు వస్తున్నారని తెలిపారు. రాబోయే రోజులలో రామగుండం ప్రాంతంలో చేపట్లే అభివృద్ధి కార్యక్రమాను సైతం మంత్రి కేటీఆర్ వివరిస్తారని, అలాగే ఐ.టి, ఇండస్ట్రీయల్ పార్క్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కుర్ణు కమ్మి భూముల సమస్యకు పరిష్కారం చూపామని, వాటి పట్టాల పంపిణీ, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 76,58,59 కింద పట్టాల పంపిణీ, బీసీ, మైనార్టీ చెక్కుల పంపిణీ, దివ్యాంగులకు పెన్షన్ ప్రొసిడింగ్స్ పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రామగుండం పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు




చేపట్టినట్లు, వైద్య కళాశాల, సబ్ రిజిస్టార్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేసిందని తెలిపారు. మంత్రి కేటీఆర్ పాల్గొనే సభకు రామగుండం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మన్సిపల్ కమీషనర్ నాగేశ్వర్ రావు, రామగుండం తహాసీల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీ శారదా శిశుమందిర్ విద్యార్థుల గణేష్ శోభాయాత్ర


2 లో




## కెటిఆర్ పర్యటనను సమన్వయంతో విజయవంతం చేయాలి

### ప్రభుత్వ విప్ బాల్క సుమన్

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్)ః వచ్చే నెల 1వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటన సందర్భంగా అధికారులు సమన్వయంగా వ్యవహరించి విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, చెన్నూరు శాసనసభ్యులు బాల్క సుమన్ సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్, డిసిపి సుధీర్ రామ్‌నాథ్‌కేకన్‌లతో కలిసి కెటిఆర్ పర్యటన సందర్భంగా మున్సిపల్, రోడ్లు భవనాలు,, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, విద్యుత్, అటవీ, సింగరేణి, జాతీయ రహదారుల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్ తొలిసారిగా మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలలో పర్యటించి సుమారు 250 కోట్ల రూపాయలకు సంబంధించి అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరవుతారని తెలిపారు. మందమర్రి మున్సిపాలిటీలో 500 కోట్ల రూపాయలతో మందమర్రి మండలం శంకరపల్లి వద్ద నిర్మించే పామాయిల్ ఫ్యాక్టరీ భూమి పూజ, 40 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో 13 వేల గృహాలకు తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ (అర్బన్) ప్రారంభోత్సవం, 29.68 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం, 25 కోట్ల రూపాయలతో ప్రత్యేక నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, మున్సిపల్ శాఖ నుండి మంజూరైన 20 కోట్ల రూపాయలతో



మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, రామకృష్ణాపూర్ – మందమర్రి పట్టణాల మధ్యలో కాళీ నగర్ వద్ద 8 కోట్ల రూపాయలతో పాలవాగుపై నిర్మించే వంతెనకు భూమి పూజ, 3.30 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో నూతనంగా నిర్మించిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం, 2 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో నిర్మించిన సమ్మక్క – సారలమ్మ


మిగతా 2లో..

# సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది



**: ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

**- గణేష్ నిమజ్జనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్**

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్ ): దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. చక్కటి సంప్రదాయాలు, ప్రజాస్వామ్యం గల భారత దేశంలో అన్ని కులాలు, మతాల ప్రజలు అన్ని పండుగలను గౌరవిస్తూ భక్తి ,శ్రద్దలతో జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన గణేష్ నిమజ్జనం సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ హిందూ ఉత్సవ సమితి ఏర్పాటు చేసి కార్యక్రమంలో ఆయన కలెక్టర్ దరావత్ సంతోష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాయకుల శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రదాయాల మహోన్నత్వం గురించి భావితరాలకు తెలియపరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాను 1984 ప్రాంతంలో కౌన్సిలర్ గా ఉన్నప్పటి నుంచి విశ్వ హిందూ పరిషత్ చేస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాలు చూస్తున్నానని, ఇంత గొప్పగా ఏర్పాట్లు చేసిన హిందూ ఉత్సవ సమితిలోని ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు. కలెక్టర్ సంతోష్ మాట్లాడతూ మంచిర్యాల ప్రజలు భక్తి శ్రద్ధలతో నవరాత్రులు జరుపుకున్నారని, నిమజ్జన కార్యక్రమాన్ని ఆధ్మాత్మిక వాతావరణంలో శాంతి యుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా కట్టుదిట్టంగా జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎసిపి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పోలీస్ ల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి సుధీర్‌రాంనాథ్ కేకన్, యవజన నాయకుడు నడిపెల్లి విజిత్ రావు, స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజు, ఎస్.ఐ.రాజేందర్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పోటు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్నకంటి రవీందర్, కోశాధికారి శ్రీనివాస్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న శ్రీ శారదా శిశుమందిర్ విద్యార్థుల గణేష్ శోభాయాత్ర



మంచిర్యాల, సెప్టెంబర్ 28 (మనం న్యూస్ ):మంచిర్యాల పట్టణంలో గురువారం నిర్వహించిన వినాయక నిమజ్జనం సందర్భంగా శ్రీ శారదా శిశుమందిర్ గణేష్ మండల్ పాఠశాల విద్యార్థుల శోభాయాత్ర విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గర్మిల్ల పాఠశాల నుంచి మంచిర్యాల పురవీధుల మీదుగా సంప్రదాయ దుస్తులతో కోలాటం, నృత్యాలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో శోభాయాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధరావత్ సంతోష్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మంచిర్యాల అడిషనల్ కమిషనర్ తిరుపతి రెడ్డి, డిసిపి సుదీర్ రామ్నాథ్ కే కన్‌లు పాఠశాల విద్యార్థులు చేసిన కోలాటాలు, నృత్యాలకు అబ్బురపడి అభినందించారు.



## కెటిఆర్ పర్యటనను సమన్వయంతో

# విజయవంతం చేయాలి



మొదటి పేజీ తరువాయి..

మహిళా భవన్ ప్రారంభోత్సవం, 1 కోటి రూపాయలతో నిర్మించిన కేసీఆర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవం, 1.54 కోట్ల రూపాయలతో నిర్మించే 2 చెక్ డ్యామ్స్ కు శంకుస్థాపన, 5 లక్షల రూపాయలతో నిర్మించిన బతుకమ్మ మైదానం ప్రారంభోత్సవం, 22.90 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో తుది దశకు చేరుకున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పరిశీలన అనంతరం మందమర్రి పట్టణంలో నిర్వహించనున్న రోడ్ షోలో పాల్గొంటారని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో 25 కోట్ల ప్రత్యేక నిధులు, 15 కోట్ల డి.ఎం.ఎఫ్.టి. నిధులు మొత్తంగా 40 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, 15.16 కోట్ల రూపాయలతో రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్మించిన 286 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం, 50 కోట్ల రూపాయలతో గాంధారి వనం వద్ద 250 ఎకరాల్లో నిర్మించే కె.సి.ఆర్. అర్బన్ పార్క్ పనులకు భూమి పూజ, రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జి . ఓ. 76 లో భాగంగా 7వ విడత సింగరేణి ఇండ్ల పట్టాల పంపిణీ అనంతరం నిర్వహించనున్న సభలో పాల్గొంటారని తెలిపారు. 35 కోట్ల రూపాయలతో తుది దశకు చేరుకున్న క్యాతనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పరిశీలిస్తారని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రోడ్ షో, సభలు, కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కార్యక్రమాలన్నీ కార్యాచరణ ప్రకారంగా సమయానికి జరిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఉచిత రక్త పరిక్ష వైద్య శిబిరం

## హృదయం,కాలేయ,కిడ్నీ పరీక్షలు ప్రత్యేకం




సుల్తానాబాద్,సెప్టెంబర్ 28 మనం న్యూస్ : ఉచిత రక్త పరిక్ష వైద్య శిబిరం శనివారం స్థానిక ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు మెడికల్ క్యాంపు నిర్వాహకులు పూరేళ్ల త్రినేష్ పిలుపునిచ్చారు. మహాదేవి సేవ ఫౌండేషన్ కరీంనగర్ వారితో పాటు ముతూట్ ఎం.జార్జ్ ఫౌండేషన్ సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో సంస్థ వైస్ ప్రెసిడెంట్ పూరేళ్ల త్రినేష్(తండ్రి పూరేళ్ల లక్ష్మీ నారాయణ (ఎస్ఎస్‌సీటీ) ఆధ్వర్యంలో పూర్తిగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు త్రినేష్ పేర్కొన్నారు. ఆయన వివరిస్తూ రక్త పరిక్షలు చేయించుకొనే వారు తప్పకుండ వారు తప్పకుండ ఏమీ తినకుండా ఉదయం 6.60 కల్ల తమ రక్త నమూనాలు ఇవ్వాలని,తర్వాత ఆహారం భుజించి గంటన్నర తర్వాత మల్లి రక్త నమూనాలు ఇవ్వాలని వివరించారు. ఇలా రక్త నమూనాలు ఇచ్చిన వారికి మధ్యాహ్నం 12.30 కల్ల రిపోర్ట్స్ అందజేస్తామని అన్నారు. ఇట్టి పరీక్షల్లో పలు రకాల వ్యాధుల గురించి వివరాలు బయట పడతాయని,ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా వచ్చిన 150 వారి రక్త నమూనాలు మాత్రమే సేకరిస్తామని,ప్రజల నుండి వచ్చే స్పందన అనుసరించి క్యాంపు నిర్వహించే రోజులు పొడగిస్తామని నిర్వాహకులు త్రినిష్ పేర్కొన్నారు. దాదాపు 2 వేల విలువ గల రక్త రక్త పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేస్తున్నామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కెసిఆర్, కెటిఆర్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

### ఎంపిగా కరీంనగర్‌కు చేసిందేమిటో సంజయ్ ప్రకటించాలి

### కరీంనగర్ అభివృద్ధిపై ఎక్కడ చర్చ పెట్టినా తాము సిద్ధమే

### పౌరసరఫరాల శాఖ చైర్మన్ రవీందర్ సింగ్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): కెసిఆర్, కెటిఆర్‌లపై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడితే సహించేది లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ను హెచ్చరించారు. ఎంపిగా గెలిచిన నాటి నుంచి కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో మొదట ప్రకటించి, ఇతరులపైన విమర్శలకు పాల్పడాలని హితవు పలికారు. గురువారం కరీంనగర్‌లో రవీందర్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ ఎంపిగా గెలిచి నాలుగున్నరేళ్ల కాలంలో సంజయ్ ఏ రోజూ ప్రజలకు అందుబాటులో లేరని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన ఆయనకు కెసిఆర్, కెటిఆర్‌ల గురించి వ్యాఖ్యానించే నైతికత లేదన్నారు. కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మి దేవాలయంలో నిర్వహిస్తారో.. కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో చర్చ జరుపుతారో..? సంజయ్ ప్రకటించాలని రవీందర్ సింగ్ సవాల్ విసిరారు. తెలంగాణ ఏర్పాటులో గాని తెలంగాణ అభివృద్ధిలో గానీ తెలంగాణకు రావాల్సిన సంక్షేమ పథకాలలో గానీ బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికి, ఇక్కడి ప్రజలకు సహకరించలేదన్నారు. రానున్న రోజుల్లో బండిని ఎంపి పదవి నుండి సాగనంపడానికి కరీంనగర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కెసిఆర్, కెటిఆర్‌లపై మరోసారి అనుచిత వ్యాఖ్యలకు పాల్పడితే కరీంనగర్‌లో తిరుగనీయబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, పెండ్యాల మహేష్, కెమసారం తిరుపతి, తుల భాస్కర్ రావు, గాలి రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## దళితుల అభివృద్దే కెసిఆర్ లక్ష్యం

### ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



తిమ్మాపూర్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): దళితుల అభివృద్దే సిఎం కెసిఆర్ లక్ష్యమని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెజ్జంకి మండలం వీరాపూర్ గ్రామ దళిత సంఘాల నాయకులు రసమయిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరడంతో వెంటనే స్పందించి విగ్ర హాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బిఆర్‌ఎస్ బెజ్జంకి మండల ఉపాధ్యక్షులుగా వీరాపూర్ గ్రామానికి చెందిన చిలుముల దేవదాస్‌ను నియమిస్తూ ఉత్తర్వుల పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేయర్ సునీల్ రావు జన్మదిన వేడుకలు




కరీంనగర్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు జన్మదిన వేడుకలను గురువారం నగరంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఆయన పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా టిఎన్జీఓల సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సునీల్ రావు కేక్ కట్ చేసిన అనంతరం పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి , జిల్లా సెక్రటరీ సంగెం లక్ష్మణరావు, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు నాగుల నరసింహస్వామి, పట్టణ అధ్యక్షులు హర్మేందర్ సింగ్, జిల్లా నాయకులు గంగారపు రమేష్, మల్క రాజేశ్వరరావు, అజ్గర్ అలీ ఏవి.రాజేశ్వరరావు, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామస్వామి, డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటయ్య, అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ తరపున బోనాల రవి, మున్సిపల్ డిపార్ట్మెంట్ తరపున రాజ్ మనోహర్, వివిధ ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అంజయ్య గౌడ్



జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పైడిపల్లి అంజయ్య గౌడ్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులకు సహాయ సహకారాలందించిన గీతా కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్ ను నియమించాలి

### బాల్క సుమన్ కు ఐక్య విద్యార్థి సంఘాల వినతి



మందమర్రి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పదవిలో విద్యావంతుడు అబ్దుల్ అజీజ్ ని నియమించాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మందమర్రిలో చెన్నూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మందమర్రి, రామకృష్ణాపూర్, మంచిర్యాలలో విద్యాసంస్థలు నెలకొల్పి ఈ ప్రాంతంలో విద్యా వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తూ, పేద విద్యార్థులకు ఉచిత విద్య బోధన అందిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతోన్న అజీజ్‌కు అవకాశం కల్పించాలన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో ఆయన ముందు నిలిచి రాష్ట్రం సాధించే వరకు జరిగిన పోరాటాల్లో ఆర్థికంగా సామాజికంగా ఉద్యమానికి సహాయ సహకారాలు అందించారన్నారు. దేశం కోసం పని చేసిన వ్యక్తి ప్రజలతో కలిసి మెలిసి ప్రజల మధ్యలో ఉండే వ్యక్తి ప్రజలలో మంచి పేరున్న వ్యక్తి అబ్దుల్ అజీజ్ ని గుర్తించి మంచిర్యాల జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పదవి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్, నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సల్మాన్, తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, తెలంగాణ విద్యార్థి సమేఖ్య జిల్లా అధ్యక్షుడు రేగుంట క్రాంతి కుమార్, నేషనల్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పురేళ్ల నితీష్, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ మండల,పట్టణ అధ్యక్షులకు సన్మానం



జమ్మికుంటరూరల్, సెప్టెంబర్ 28(మనం న్యూస్ ): నూతనంగా ఎన్నికైన ఎన్ ఎస్ యు ఐ మండల, పట్టణ అధ్యక్షులను జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నూతన అద్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి ఎన్నికకు సహకరించిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అద్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూర్ వెంకట్ కి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కసబోజుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, మైనార్టీ నాయకులు ఎండి సలీం కాంగ్రెస్ నాయకులు శంకర్ పిన్నింటి నాగేంద్ర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షునిగా అన్వేష్ నియామకం



ఇల్లందకుంట మనం న్యూస్: ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షునిగా మల్లన్నపల్లి గ్రామానికి చెందిన పసునూటి అన్వేష్‌ను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ నియమించారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించినందుకు ఎన్ఎస్ యుఐ రాష్ట్రశాఖ అధ్యక్షులు బల్మూరి వెంకట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే కాలంలో విద్యార్థుల పక్షాన ఉంటూ వారి సమస్యలపై పోరాడుతూ వారికి అండగా ఉంటానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన మండల అధ్యక్షుడు ఇంగ్లే రామారావు, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు అనిల్‌కుమార్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు అనుమాన్ ప్రసాద్, టీపీసీసీ సభ్యులు కర్ర భగవాన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ పార్టీ సోషలో మీడియా, వివిధ గ్రామాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, యూత్‌కాంగ్రెస్‌నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ విశ్వనాథ ఆలయంలో వినాయక ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నడిపెల్లి



మంచిర్యాల, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): పట్టణంలోని శ్రీ విశ్వనాథ ఆలయంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం, వాసవి ఆర్య వైశ్య యువజన సంఘం, మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జనం సందర్భంగా ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రఘునాథ్ ఎరవెల్లి, డిసిపి సుధీర్ రామ్నాథ్ కే కన్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్య వైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టడం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం చైర్మన్ ముక్త శ్రీనివాస్, అధ్యక్షులు కొత్త రాజేశం, యువజన సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి రవీందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగిశెట్టి జ్యోతి, ఆలయ కమిటీ సభ్యులు, 31 వార్డ్ కౌన్సిలర్ సురేష్ బల్దువా పాల్గొన్నారు.

### ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు**



మందమర్రి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ గత నాలుగు రోజులుగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె శిబిరాన్ని గురువారం మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదెలు, భాగ్యలక్ష్మిలు సదర్శించి, సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. ఆశాలకు తక్షణమే 18వేల రూపాయల వేతనం ప్రకటించాలని, జాబ్ చార్ట్ ను విడుదల చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లందరికీ హెల్త్ కార్డులతోపాటు ప్రసూతి సెలవులను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ వారి తరఫున పోరాడుతుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆశాలతో కలిసి పోరాటానికి సిద్ధమవుతావని హెచ్చరించారు.

### ఈటలను కలిసిన గడ్డం నాగరాజు



మానకొండూర్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): తెలంగాణ బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్‌ను మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి గడ్డం నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఈటలను కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం మానకొండూరు నియోజకవర్గం నుంచి తనకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా పార్టీ కోసం నిరంతరం పాటుపడుతూ ప్రజాసేవలో మానకొండూర్ నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు ప్రతి విషయంలో చేదోడు వాదోడుగా నిలుస్తున్నట్లు చెప్పారు.

## విద్య, వైద్యం, ఉద్యోగం అందించడంలో

# బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**జేబులు నింపుకోవడానికే బీఆర్ఎస్ ప్రభుత్వం**

**బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష**



పెద్దపల్లి, అక్టోబర్ 28(మనం ప్రతినిధి): విద్య, వైద్యం, ఉద్యోగాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష ధ్వజమెత్తారు. మండలంలోని నిట్టూరు గ్రామంలో 45వ రోజు గురువారం మన ఊరు మన ఉష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష హాజరై ఇంటింటికి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీని ప్రజలకు వివరిస్తూ బీఎస్పీ అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజల సంక్షేమాలు కోరే ఒక్క పథకం



కూడా లేదని, కేవలం నాయకుల జేబులు నింపుకోవడానికే బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని మండిపడ్డారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎంతో మంది నిరుపేదలు జ్వరాలతో, చిన్నచిన్న జబ్బులతో ప్రాణాలను కోల్పోతున్నారని వాపోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్య,వైద్యం, ఉద్యోగాలు అందించడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. గురువారం నిట్టూరు గ్రామంలో దాదాపు 100మందికి పైగా వివిధ పార్టీలకు చెందిన మహిళలు బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఎస్పీ బలపరిచేందుకు ఎంతోమంది మహిళలు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. గ్రామంలోని మహిళలు దాసరి ఉషను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్, కోశాధికారి ఎండి రియాజ్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ, స్థానికులు ఎనుగందుల విజయ, పోరండ్ల సువర్ణ, నోముల రాజమ్మ, పోతామి రాధ, ఎనుగందుల శ్రావణి, వడ్డెపల్లి సుగుణ, ఎనుగందుల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జీవితం అందరికీ ఆదర్శం

**మాజీ సైనికులు రాజేష్ పివ్హాల్**

**ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు**



మందమర్రి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): భారత స్వాతంత్రం కోసం పోరాటం చేసి ఉరి కొయ్యలను ముద్దాడిన యువ కెరటం భగత్ సింగ్ జీవితం అందరికీ ఆదర్శమని మాజీ సైనికుడు రాజేష్ పివ్హాల్ పేర్కొన్నారు. గురువారం మందమర్రిలో కార్గిల్ యుద్ధ వీరుడు రాజేష్ పిహ్వాల్ నివాసంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసులో దేశంలోనే గొప్ప వీరుడని ఆయన చేసిన త్యాగం మరువలేనిదని భావితరాలు అతని త్యాగాన్ని గుర్తించుకోవాలని ఆయన తెలిపారు . ఆయన బ్రిటిష్ వారిపై తిరగబడ్డతీరు ఇప్పటికే మరవలేనిది ఆయన చిన్న వయసులోనే స్వాతంత్ర కోసం పోరాడిన వీరుడన్నారు. చివరికి బ్రిటిష్ వారి చేతిలో ఉరి కంభం ఎక్కి వీర మరణం పొందారని తెలిపారు. ఆయన జయంతి వేడుకలు జరుపుకోవడం తన జీవితంలో మర్చిపోలేని అనుభూతని ఆయన తెలిపారు. భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని భగత్ సింగ్ చరిత్రను నేటి విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతీయులందరూ ఆయనను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి రాణి పిహ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సేవ కోసమే

# రాజకీయాల్లోకి వచ్చా



నస్పూర్, సెప్టెంబర్ 28( మనం న్యూస్)ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని బీజేపీ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు.గురువారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సింగపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు వెరబెల్లి స్రవంతి రఘునాథ్ దంపతులు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ నస్పూర్ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారం బీజేపీతోనే సాధ్యమని, మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టామని, కరోన సమయంలో కోవిడ్ సోకిన వారికి ఉచితంగా మందులు, చనిపోయిన వారికి ఆర్థిక సహాయం, వరద బాధితులకు సహాయం, నిరుద్యోగులకు ఉచిత పోలీస్, గ్రూప్స్ శిక్షణ, ఉచిత వైద్య శిబిరాలు చేపట్టమన్నారు. మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు అవకాశం ఇస్తే సేవకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సత్రం రమేష్, పానుగంటి మధు, కుర్రే చక్రి, రంగు రమేష్, పులి కిష్టయ్య, మర్త నారాయణ, మార్త శంకర్, కుర్రే లింగయ్య, ముత్యాల రాయమల్లు, కోట శంకర్, జుమ్మిడి రాజేష్, కొండ వెంకటేష్, అంబాల సాగర్, సిరికొండ రాజు, రూప దేవి, స్వప్న రెడ్డి, సుమలత, కొంతం మహేందర్, బద్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ

## కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు ఆశాల వినతిపత్రాలు



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): తమ సమస్యలు పరిష్కరించాలని రోడ్డెక్కి ఆందోళనలు చేపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని పేర్కొంటూ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆశా కార్యకర్తలు వినూత్న నిరసన చేపట్టారు. తమ సమస్యలను వినేందుకు కూడా సిఎంతో పాటు మంత్రులకు కనీసం సమయముండడం లేదని పేర్కొంటూ కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు వినతి పత్రాలు సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు గత నాలుగు రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్నా, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కెటిఆర్ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బుధవారం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా కెటిఆర్ ఆశా కార్యకర్తల గురించి మాట్లాడకపోవడం కార్మికుల పట్ల ఆయనకున్న నిర్లక్ష్యపు ధోరణిని వ్యక్తపరుస్తోందన్నారు. జిల్లా కేంద్రంలో తమ హక్కుల సాధన కొరకు పోరాటం చేస్తున్న ఆశా కార్యకర్తలను అణిచివేసే ధోరణి కొనసాగిస్తున్నారని, కనీసం కూర్చునేందుకు టెంటు వేసుకునేందుకు కూడా అనుమతివ్వకుండా ఆదేశాలు జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆశా కార్యక ర్తల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి, వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, నక్క దేవదాస్, సందు పట్ల పోచమల్లు, ఆశ యూనియన్ అధ్యక్షులు మంజుల, గౌరవాధ్యక్షులు భారతి, కార్యదర్శి జయశీల, జిల్లా ఉపాధ్యక్షులు గాయత్రి, శ్రీలత, కోశాధికారి కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుతో జగన్ అరాచకం పరాకాష్టకు చేరింది

### టిడిపి పట్టణాధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): టిడిపి అధినేత, అపార రాజకీయానుభవమున్న మచ్చలేని నాయకులు చంద్రబాబు నాయుడు అరెస్ట్ తో జగన్ రెడ్డి అరాచకం పరాకాష్టకు చేరిందని తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ సాయిబాబా దేవాలయంలో చంద్రబాబు త్వరగా జైలు నుంచి బయటికి రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక, ప్రజల నుంచి బాబుకు వస్తోన్న అశేష మద్ధతును తట్టుకోలేక అన్యాయంగా కేసులు బనాయించి జైల్లో పెట్టడం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి పాలవుతామనే భయంతోనే బాబుకు సంబంధం లేని కేసులో ఇరికించారన్నారు. అంతటితో ఆగకుండా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు వస్తున్న ఆదరణను ఓర్వలేక లోకేష్‌ను అరెస్ట్ చేయాలని పన్నాగాలు పన్నుతున్నారని శేఖర్ గౌడ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఓటుతో సైకో జగన్ కి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి ఇరుకుల్లా భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్, టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి, నాయకులు శ్యాగ ప్రశాంత్, జెట్టి కొమురయ్య, ఆడెపు సత్తయ్య, పండుగ స్వామి, సమ్మెట రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాగిరెడ్డిపల్లె ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్‌గా మంద శ్రీనివాస్

చిగురుమామిడి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో నాబార్డ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ రైతు సొసైటీ అధ్యక్షులుగా మంద శ్రీనివాస్ నీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ ఉపాధ్యక్షులుగా కూన సురేష్, కార్యదర్శిగా జెల్ల కుమార్, కోశాధికారిగా బొమ్మగొని రాజ బహుదూర్ గౌడ్, సహాయ కోశాధికారిగా ఆన్నాడి స్వరూప, డైరెక్టర్లుగా నారాల రాజయ్య, అన్నాడి నరసింహారెడ్డి, వెంకటయ్య, సులోచన, బరిగెల సంపత్ లను రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల అధికారి రామారావు పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించిన అనంతరం ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందించారు. అనంతరం మంద శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో సొసైటీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. రైతులకు కావాల్సిన ఎరువులు సకాలంలో తెప్పించి అందుబాటులో ఉంచుతామని సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన ఎన్నికకు సహకరించిన గ్రామ సర్పంచ్ సన్నీళ్ల వెంకటేష్,ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, కుల సంఘాల పెద్దలకు, గ్రామ యువకులకు మంద శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.




## వాడవాడనా మేయర్ సునీల్‌రావు జన్మదిన వేడుకలు

కరీంనగర్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్): నగర మేయర్ యాదగిరి సునీల్ రావు 56 వ జన్మదిన వేడుకలు గురువారం నగరంలో వాడవాడనా అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పలు యువజన, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరిపారు. కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, కేక్ కట్ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో బాగంగా ఉదయం ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో మేయర్ యాదగిరి సునీల్ రావు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి సంబరాలు చేశారు. అనంతరం అయ్యప్ప దేవాలయంలో స్వామీ వారికి ప్రత్యేక పూజలు చేశారు. పుట్టిన రోజు సంధర్భంగా ఆలయ అర్చకులు మేయర్ యాదగిరి సునీల్ రావు కు వేద మంత్రోచ్చరణల మధ్య ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు తినిపిస్తూ సంబరాలు చేశారు. నగరంలోని 33 వ డివిజన్ భగత్ నగర్ లో మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మేయర్ క్యాంపు కార్యాలయం సిబ్బంది ఆద్వర్యంలో మేయర్ కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. మేయర్ యాదగిరి సునీల్ రావు ను పెద్ద గజమాలతో కార్యాలయ సిబ్బంది సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరో వైపు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మేయర్ కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. టీఎన్జీవో సంఘం ఆద్వర్యంలో మరో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద మేయర్ యాదగిరి సునీల్ రావు కు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పౌర సరఫరాలు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ మీసేవ కార్యాలయంలో సునీల్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంత్రి ఆద్వర్యంలో మేయర్ కేక్ కట్ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, ఉద్యోగుల ఆద్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. 60 డివిజన్ల కార్పొరేటర్లు నగరపాలక సంస్థ కార్యాలయంలో సునీల్ రావును గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగరపాలక సంస్థ పలు విబాగాల ఆద్వర్యంలో కేక్ కచ్ చేసి సంబరాలు చేశారు. హౌజింగ్ బోర్డు క్యాన్సర్ హాస్పిటల్ లో కార్పోరేటర్ నేతికుంట యాదయ్య ఆధ్వర్యంలో క్యాన్సర్ రోగులకు మేయర్ అన్నదానం చేశారు. అనంతరం కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్ ఆద్వర్యంలో సవరన్ స్ట్రీట్ నెహ్రూ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం లో మేయర్ పాల్గొని పలువురికి అన్నదానం చేశారు. స్థానిక తెలంగాణ చౌక్ లో బీఆర్ఎస్ నాయకులు ఉయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 56 కేజీల భారీ కేక్ ను మేయర్ యాదగిరి సునీల్ రావు కట్ చేసి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ వద్ద అభిమాని ఖాలీద్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. 33 వ డివిజన్ సంజీవ్ నగర్ లో అభిమాని షేక్ ఇమ్రాన్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. అభిమాని రవివర్మ ఆద్వర్యంలో తిరుమల నగర్ లో బేబి స్టూడియో లో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం పెద్దమ్మ దేవాలయం సమీపంలో జైభూన్ యూత్ అద్యక్షులు హమీద్ ఆద్వర్యంలో ముస్లింలకు అన్నదానం చేశారు. అనంతరం అనారోగ్యం తో బాడపడుతున్న ఓ నిరుపేదకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఎంఏ ఖరీం ఆద్వర్యంలో మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. మేయర్ యాదగిరి సునీల్ రావు పై ఇటీవల రూపొందించిన పాట రిలీజ్ కార్యక్రమం జరిగింది. మేయర్ యాదగిరి సునీల్ రావు కరీం రికార్డింగ్ చేసిన పాటను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం దాండియా ఆట పాటలతో సంబరాలు చేశారు. అనంతరం పెద్దమ్మ టెంపుల్ వద్ద జైబూన్ యూత్, పెద్దమ్మ యూత్ సంఘాల ఆద్వర్యంలో మేయర్ యాదగిరి సునీల్ రావు ను భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం మేయర్ యాదగిరి సునీల్ రావు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



## చంద్రబాబు అరెస్టుకు నిరసనలు తెలిపితే...

# కెటిఆర్‌కు ఉలుకెందుకు..?

### టిడిపి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్)ః టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రజలు ఆందోళనలు నిర్వహిస్తుంటే మంత్రి కెటిఆర్‌కు ఉలుకెందుకని ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. బాబు అరెస్టు ప్రభావం గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలో 42 నియోజకవర్గాల్లో ఉంటుందని, తద్వారా తమకు తెలంగాణలో ఓట్లు తగ్గుతాయనే కెటిఆర్ సహనం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఐటి ఉద్యోగులు, ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున సంఘీభావం తెలుపుతుంటే కేటీఆర్ కు వచ్చిన బాధ ఏంటని ప్రశ్నించారు. ఐటీ ఉద్యోగులు, ప్రజలు మద్దతుగా నిలవడంతో కేటీఆర్ తట్టుకోలేకపోతున్నారని, అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారన్నారని వ్యాఖ్యానించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గంగాధర కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసి ప్రపంచంలోనే హైదరాబాద్ కు ప్రధాన గుర్తింపు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు. అక్రమ అరెస్టుకు జైలు పాలు అయితే అభిమానులు తెలంగాణలో ర్యాలీలు నిర్వహిస్తుంటే మీరు ఆంక్షలు విధించి ఐటీ ఉద్యోగులపై పోలీసు నిర్బంధ కాండా ఎంతవరకు సబబని ప్రశ్నించారు. టిడిపి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దామెరసత్యం మాట్లాడుతూ చంద్రబాబు గురించి మాట్లాడే కనీస నైతికత కెటిఆర్‌కు లేదన్నారు. హైదరాబాద్‌లో ఐటి వ్యవస్థను అభివృద్ధి చేసింది చంద్రబాబేనని, ఆ అభిమానం కారణంగానే ఐటి ఉద్యోగులు, వారి కుటుంబాలు బాబుకు



మద్ధతుగా ఆందోళన నిర్వహిస్తున్నారన్నారు. కెటిఆర్ అహంకారంతో బిఆర్‌ఎస్ పార్టీకి పుట్టగతులు లేకుండా పోతుందన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొలుమల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పూలతో ఆశా కార్యకర్తల నిరసన




కరీంనగర్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్)ః తమ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొంటూ ఆశా కార్యకర్తలు గురువారం వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తోన్న సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆశాలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రజిత, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత, జిల్లా అధ్యక్షులు శారద ,నాయకులు పద్మ,శోభ,విజయ లక్ష్మి,రాజమణి,లలిత, శైలజ, పద్మ,శోభ,శంకరమ్మ,పరిమిత, స్వరూప,లక్ష్మి,సదాలక్ష్మి, సరోజన, సుహాసిని,లత తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో జరిగే రక్తదాన శిబిరానికి మండలంలోని ప్రజలు హాజరై రక్తదాతలు అవ్వండి

### కాల్వశ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్ ముత్తారం ఎస్సై మధుసూధన్‌రావు



ముత్తారం,సెప్టెంబర్ 28 మనం న్యూస్ ః పెద్దపల్లిలో అక్టోబర్ రెండున జరిగే రక్త దానా శిబిరానికి ముత్తారం మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి రక్త దాతలు కావాలని గురువారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ లో కాల్వశ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్,ముత్తారం ఎస్సై మధుసూధర్‌రావుతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. రక్తం దానం చేయడం ద్వారా వయస్సు తగ్గిపోయి యుక్త వయసు యువకులు లాగా తయారవుతారని అన్నారు.అన్ని దానాలలో కెల్లా రక్తదానం మిన్న అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలు కాపాడి వారి ప్రాణాలను నిలబెట్టిన వాళ్ళం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో కేశనపల్లి సర్పంచ్ నూనె కుమార్,ముత్తారం సర్పంచ్ రజిత రఫీ,గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో కనీస సౌకర్యాలు కరవు

### బెడ్లు లేక వరండాలో రోగులు ఇబ్బంది పడుతున్నారు

### సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్)ః జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో కనీస సౌకర్యాలు కరవై రోగులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆసుపత్రి జ్వరపీడితులతో కిక్కిరిసిపోయిందని బెడ్లు సరిపోక వరండాలలో పడుకోబెడుతున్నారన్నారు. గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లా కేంద్ర ప్రధానాసుపత్రిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందుతున్న చికిత్స, సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేక ప్రజలు జ్వరాల భారిన పడుతున్నారని జ్వరంతో ఆసుపత్రులకు వచ్చిన రోగులకు ప్రభుత్వం సౌకర్యం కల్పించడంలో విఫలమైందని పేర్కొన్నారు. నిలువ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయక పోవడం వల్ల ఇంటి పరిసరాలలో స్ప్రే చేయకపోవడం వల్ల డెంగీ దోమలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి మూడు వందల బెడ్లకే పరిమితమైందని ముఖ్యమంత్రి కెసిఆర్ కరీంనగర్ పర్యటనలో ప్రభుత్వ ఆసుపత్రిని వెయ్యి బెడ్ల ఆసుపత్రి చేస్తామని చెప్పి ఎనిమిది సంవత్సరాలైనా ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉందని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. స్థానిక మంత్రి గంగుల కమలాకర్ కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రస్తుత పరిస్థితిని



చక్కదిద్దడానికి స్పెషల్ ఫండ్స్ కేటాయించి సౌకర్యాలు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దన్న సింగ్, జీడి రమేష్, పొరండ్ల రమేష్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, అన్నే జ్యోతి, స్వరూప, మహమ్మద్ భారీ, బషీర్, మెతుకు కాంతయ్య, ముక్క భాస్కర్, కుర్ర పోచయ్య, ఇమామ్, ఖలీల్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కీర్తి కుమార్, సర్వర్, సిరాజొద్దిన్, సోహేల్, అజ్మత్, హనీఫ్, యోన, జిలకర రమేష్, ఇమ్రాన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న మధ్యాహ్న భోజన నిర్వహుల నిరవధిక సమ్మె

ముత్తారం,సెప్టెంబర్ 28 మనం న్యూస్ ః ముత్తారం మండలకేంద్రంలోని ఎంఈఓ ఆఫీస్ ముందు మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం నిరవధిక సమ్మె చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలను పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేస్తూ తొమ్మిదవ రోజు సమ్మెను కొనసాగించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సర్కులర్ నంబర్,8/2023 ను వెంటనే అమలు చేసి పెంచిన బకాయి వేతనాలను చెల్లించాలని వంట కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు. కేరళ ప్రభుత్వం రోజుకు 600 రూపాయలు చెల్లిస్తున్నట్లుగా తెలంగాణ ప్రభుత్వం కూడా చెల్లించాలని 100 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో నలుగురు వంట మనుషులను నియమించి పనిచేసే పద్ధతిలో ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదేవిధంగా 9,10వ తరగతి విద్యార్థుల మెస్ బిల్లులను చెల్లించి పెరుగుతున్న వస్తువుల




ధరలకు అనుకూలంగా కోడిగుడ్లు, గ్యాస్ ఇతర నిత్యావసర వస్తువుల ధరల కనుగుణంగా మేస్ చార్జీలు పెంచాలి ప్రభుత్వం వంట సామాగ్రి మరియు నిత్యావసర వస్తువులను సరాపర చేస్తామని హామీ ఇచ్చి నేటికి పంపిణీ చేయనుందున వంట చేయలేకపోతున్నాం అన్నారు. వంట కార్మికుల అక్రమ తొలగింపులను నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు మండల అధ్యక్షురాలు తోడేటి లావణ్య,జంగం లక్ష్మి,నూనెటి రాధమ్మ,భాగ్యలక్ష్మి,సిహెచ్ పద్మ,ఓదెలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.